పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 2015

# లోక విద్య ప్రపంచం

పక్షపత్రిక

లోకవిద్యాధరుల గొంతు

సంపుటి-2, సంచిక-3 1 జనవరి - 2015 సంపాదకుడు & ప్రచురణ కర్త : టి. నారాయణ రావు వెల. రూ. 2

## లోకవిద్య జనాందోళన - ఏం చేయాలి?

లోకవిద్య సమాజం అనగా రైతులు, చేతివృత్తి దారులు, దళితులు, ఆదివాసులు, చిన్నదుకాణాదారులు, చిరువ్యాపారులు, మహిళలు మొదలగువారు. ఎవరైతే తమకున్న జ్ఞానం ఆధారంగా కుటుంబాలు, కమ్యూనిటీల నుండి వారసత్వంగా వచ్చిన పనులు, నైపుణ్యం కలిగి వున్నారో వారు నేడు తమ ఉనికి దెబ్బతినే పరిస్థితి ఎదుర్కొంటున్నారు. గత 20 సం॥లుగా ఉపాధి అవకాశాలు ఉద్దేశ్య పూర్వకంగా లేదా పరోక్షంగా దెబ్బతిని లోకవిద్య సమాజంలోని సభ్యులు తమ వృత్తిని వదిలిపెట్టి ఇంతకన్నా మెరుగైన అవకాశాలకోసం అన్వేషిస్తున్నారు.

ఇది మనదేశంలో మాత్రమే కొత్త కాదు. ప్రపంచం అంతా జరుగుతోంది. భిన్నకాలాలలో ప్రజలు తాముజేసే పనులను వదిలిపెట్టారు. (భూమి, అడవులు, చెరువులు, మౌలిక అవసరాలు అందుబాటులో వుండడం) వీరు చేసే ఉత్పత్తులకు కావల్సిన మార్కెట్, సేవలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వీరంతా నిర్బంధంగా తక్కువ వేతనం లభించే కూలీలుగా మారిపోతున్నారు. దేశంలో అనేక భాగాలలో ఈనాడు మనకు ప్రత్యక్షంగా కనబడేది ఈ ఉత్పత్తిదారుల కనీస అవసరాలు ఆహారం, బట్ట లభించక అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దక్షిణ అమెరికాలో జనాభాలో పెద్ద సంఖ్యలో ఆదివాసులు, చిన్నరైతులు, మత్స్యకారులు మొ॥వారు పరిశ్రమల మైనింగ్ కొరకు భూసేకరణతో, నదులలో ఏర్పడుతున్న తీవ్రకాలుష్యం, జనటిక్ విత్తనాలు, రసాయనిక ఎరువుల వల్ల పంటలు నష్టపోతున్నారు. కేంద్రీకృతమైన పెట్టుబడిదారీ ఉత్పత్తి, మార్కెట్ విస్తరణ దీనికి ప్రధాన కారణం దేశంలో 70శాతం ప్రజలు ఈ విధంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా చిన్న వృత్తి దారులు తమ ఆహార, నిత్యావసరాల కొరకు వారికున్న జ్ఞానం ఆధారంగా రోజువారీ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. తమ బతుకు తెరువుకు ఆధారమైన జ్ఞానం తమ పూర్వీకులు, తెగలనుండి వారసత్వంగా పొందారు. ఈ రకమైన జ్ఞానాన్ని వారికి స్కూళ్ళు, కాలేజీలలో ఎవరూ నేర్పలేదు. భారతదేశంలో వారి సాంఘిక, ఆర్థిక హోదా, గుర్తింపు వారి కులం ద్వారా పొందుతున్నారు. వారి మధ్య సంబంధాలు సంఘటితం కావడం అనేది వారు స్థానిక కమ్యూనిటీ (కులాలకి) చెందినవారనే దానిపై ఆధారపడి వుంది. ఈ విధమైన కుల విభజన పెట్టుబడిదారీ కేంద్రీకృత ఉత్పత్తికి కావల్సిన చౌక శ్రామికులను అందిస్తోంది.

పెట్టుబడిదారీ వాణిజ్యం పెరుగుదలతోపాటే సామాజిక విభజన, కులాల మధ్య ఘర్షణ ప్రజలమధ్య తీవ్ర ఆర్థిక వ్యత్యాసాలకు దారితీయడమేకాకుండా దాన్ని పెంచి పోషిస్తున్నాయి. ఐరోపా ఖండంలో రైతులు, చేతివృత్తిదారులు పరిశ్రమలలో కార్మికులుగా మారడంతో గణనీయంగా కార్మిక వర్గం పెరిగింది. ముఖ్యంగా 19వ శతాబ్దం మధ్య కాలాలనుంచి పారిశ్రామికీకరణ ఐరోపా ఖండంలో సామాజిక విభజనను స్పష్టం చేసాయి. కార్మికశక్తితో అనంతంగా పోగుపడుతున్న సంపదను కొద్దిమంది పారిశ్రామిక పెట్టుబడిదారులు హస్తగతం చేసుకోవడంతో తమ వాటా కోసం కార్మిక ఉద్యమాలు పెరగసాగాయి. దీనికి కార్ల్‌మార్క్స్ సారథ్యంలో 1917 రష్యా విప్లవానికి తద్వారా సోవియట్ యూనియన్‌లో కార్మిక వర్గం అధికారంలోకి రావడానికి దారితీసింది. దీనికి భిన్నంగా మావో నాయకత్వంలో చైనారైతులు పెట్టుబడిదారీ భూస్వామ్యవర్గంపై రైతుల ప్రయోజనాల దృష్ట్యా తిరుగుబాటుచేయడం 1949లో విశాలరైతాంగ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడాన్ని మనం చూసాం.

ఐరోపా ఖండవు పెట్టుబడిదారీ వర్గం పారిశ్రామిక విప్లవనాంతరం తమ వస్తువులను అమ్ముకునే, ముడిసరుకుకొనే వ్యాపారం పేరుతో భారత్‌లో ప్రవేశించడం రాజ్యాధికారం చేజిక్కించుకోవడంతో పాటు వారి అవసరాల నిమిత్తం నూతన విద్యా విధానాన్ని పాఠశాలలు, కళాశాలలు విశ్వవిద్యాలయాల ద్వారా ప్రవేశపెట్టడం జరిగింది. ఈ నూతన విద్యా విధానం పూర్తిగా దిగుమతికాబడిన శాస్త్ర, సాంకేతిక విద్యనే అభివృద్ధి చెందిన విద్యగా అభ్యసించి నూతన నైపుణ్యాలు గల వర్గంగా తయారవడం, స్థానిక శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలను కల్గిన వార్ని వెనకబడిన వారుగా ముద్ర వేయడం జరిగింది. ముఖ్యంగా 1857 మొదటి స్వాతంత్ర్య సంగ్రామం విఫలమవడం ఈ నూతన విద్యావంతులందరూ తెల్లదొరల ప్రభుత్వానికి మద్దతు పలకడం, అదే చదువు చదివిన అతికొద్దిమంది స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం ప్రారంభించిన స్వాతంత్రోద్యమం సమానత్వమనే, సామాజిక న్యాయమనే సూత్రాలతో క్రమంగా బలపడడం జరిగింది. ముఖ్యంగా అగ్రకులాల వారు ఎవరైతేఈ నూతన విద్యావిధానంలో చదువును అభ్యసించారో వారంతా పెట్టుబడిదారీ విధానంలోనే అభివృద్ధి జరుగుతుందని, అది స్వతంత్ర భారతదేశంలో నూతన సామాజిక న్యాయ సూత్రాల అమలుతో కులాల ఆధారంగా ఏర్పడ్డ తారతమ్యాలు తీరుస్తాయని కొత్త జాతీయోద్యమంలో సౌభ్రాతృత్వంతో నివసించే సమాజంలో కుల వివక్షత నుంచి విముక్తి కలుగుతుందని బలంగా నమ్మారు. కానీ గాంధీజీ ఆ పెట్టుబడిదారీ అభివృద్ధి ద్వారా స్థానిక లోకవిద్యా సమాజంలో మరింత దారిద్ర్యం ప్రబలుతుందని గమనించారు. అందుకే లోకవిద్య సమాజం పునర్ నిర్మాణం సాంఘిక అసమానతలను తొలగించడంతోనే జరుగుతుందని అంటరానితనం, స్త్రీల అణచివేత, అపరిశుభ్రత; మానవ, శారీరక శ్రమను చిన్నచూపు చూడడం, ప్రకృతి వనరుల విధ్వంసం లేని సమాజాన్ని సృష్టించాల్సిన అవసరాన్ని బోధించారు. మరోమాటలో చెప్పాలంటే స్వాతంత్ర సంగ్రామాన్ని ప్రథమ లోకవిద్యజనాందోళన మార్గంలో ప్రయాణించే క్రమంలోనే భారత స్వాతంత్ర్యాన్ని చూసారు. స్థానిక లోకవిద్య సమాజపు వాణి అవసరాలు, ఉత్పత్తి శక్తులు, సేవావృత్తులు, స్థానిక సంతల ద్వారానే స్వతంత్ర్యం బలపడుతుందని విశ్వసించారు.

కానీ 67 ఏళ్ళ స్వాతంత్ర్యంలో లోకవిద్య సమాజాన్ని ప్రతీ అంశంలో మరింత ప్రమాదపు టంచులలో చేర్చడానికే పాలన సాగింది. ఒకప్పుడు లోకవిద్య సమాజం తమ మౌలికవసరాలైన ఆహారం, బట్ట, నివాసం ద్వారా జీవనం గడిపే స్థితి నుండి నేడు కేంద్రీకృత అభివృద్ధి ప్రణాళిక ద్వారా పట్టణ పారిశ్రామిక వర్గాల దయాదాక్షిణ్యాల పై పూర్తిగా ఆధారపడే దుస్థితికి దిగజార్చారు. ఈ ఆధునిక విద్యను సైతం లోకవిద్య సమాజం ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఉపకరించక పోగా రోజుకు ఒక కుటుంబానికి 50 రూ॥ల ఆదాయం కూడా పొందని స్థితికి నెట్టారు. నిర్ధాక్షిణ్యంగా నిర్బంధంగా భూసేకరణ, గనుల కోసం అడవుల సేకరణ ఈ రోజు విశాలరైతాంగాన్ని, గిరిజనులను దిక్కులేనివారిగా, గూడు లేనివారిగా ఒక్క మాటలో చెప్పాలంటే ఎప్పటికీ సహాయాన్ని అర్థించి దేబిరించే వారిగా తయారుచేస్తున్నారు. సామాజిక అవసరాలైన రంగు రంగుల వస్త్రాల ఉత్పత్తి రకరకాల పాత్రలు, దైనందిన అవసరాలకు చెందిన పనిముట్లు, స్థానిక సేవలు మొదలైన పనులలో నిమగ్నమైన చేనేత వృత్తిదారులు, మత్స్యకారులు, ఇతర వృత్తిదారులు, రైతులు అందరు కూడా ఏ నైపుణ్యం లేని కార్మికులుగా ముద్రవేసి రోజువారీ కూలీలుగా మార్చివేస్తున్నారు. ఈ వృత్తులలో వున్నవారి పిల్లలందరూ తమ తల్లిదండ్రులు చేసిన వృత్తులు తాము గడిపిన బాల్యం అంతా వృథాయని ఈ లోకవిద్య ఎందుకూ పనికిరానిదని నూతన పారిశ్రామిక విధానాన్నీ ప్రాపంచీకరణనూ స్వాగతిస్తున్నారు. స్థానిక సంతలద్వారా వస్తువుల మార్కెట్ ద్వారా తమ యొక్క జీవనాన్ని గడిపే లోకవిద్య సమాజంలోని నిపుణులంతా తమ శ్రమకు, జ్ఞానానికి, తమ వస్తువులకు సరైన ధరరాని పరిస్థితులతో కృంగిపోతున్నారు. ఒకప్రక్క సామాజిక పరమైన వనరులన్నీ కంపెనీల పేరుతో వ్యక్తుల ఆధీనంలోకి వెళ్ళిపోతున్నాయి. వ్యక్తిగత ఆదాయం పెంచుకునే క్రమంలో మానవతా విలువలకు ప్రతీక్షణం మంగళం పాడటం జరుగుతోంది. ప్రకృతి విరుద్ధంగా ప్రతీ ఒక్కరూ, మిగతా సమాజాన్నీ, సహజ వనరుల్ని తమ చెప్పుచేతల్లో ఉంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్కమాటలో మానవత్వం స్థానే దానవత్వం ప్రవేశించింది.

ఈ లోకవిద్య సమాజం యొక్క శక్తి తమ నైపుణ్యం ద్వారా తరతరాల నుండి చేస్తున్న పనులలో నిత్య నూతనంగా తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడంలో ఆ వస్తువుల వినియోగంలో మాత్రమే తమ భవిష్యత్ ఉందనీ; తద్వారానే తాము స్వతంత్రంగా జీవితం సాగించగలమని గుర్తించాల్సిన అవసరమే లోకవిద్య. సామాజిక పునర్‌నిర్మాణంలో మార్పులకనుగుణంగా తారతమ్య బేధాలు లేకుండా జాతి, కుల బేధాలు లేని నిరంతర సౌభ్రాతృత్వం కోసం ఒకరి అవసరాలను మరొకరు గుర్తిస్తూ తమ కష్టసుఖాలను పాలుపంచుకుంటూ ముందుకు వెళ్ళడమే మన ముందున్న ఏకైక మార్గం. ఇటువంటి స్థానిక పరిపాలన, స్థానిక ఉత్పత్తులు, వాటి వినియోగం మాత్రమే అభివృద్ధి పథంలో స్థానిక సమాజాన్ని పునర్‌నిర్మించగలమని లోకవిద్య ద్వారానే కేంద్రీకృత పెట్టుబడిదారీ ఉత్పత్తి వినియోగాలను ఎదిరించడం సాధ్యమని లోకవిద్యజనాందోళన పేరుతో విద్యాశ్రమం వారణాసి నుంచి 2011 నుంచి లోకవిద్యజనాందోళన ఉద్యమం వివిధ కార్యక్రమాలు చేపట్టింది.

వివిధ వర్గాల మధ్య సమాన ప్రాతిపదికన సౌభ్రాతృత్వంతో నూతన సమాజాన్ని నిర్మించడానికి మానవత్వపు విలువలతో స్థానిక మార్కెట్లను వృద్ధి చేయడానికి లోకవిద్య సమాజంలోని వివిధ వర్గాల మధ్య చర్చ అవసరాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగింది. దీంట్లోనే సామాజిక కుటుంబ, సేవారంగంలో ప్రముఖ పాత్ర వహించే మహిళలను కూడా సమానంగా గౌరవించే ప్రాతిపదికన భాగస్వాములను చేయడం జరుగుతోంది. అవగాహనతోనే సమాజంలో వున్న లోకవిద్య ద్వారా ఉత్పత్తులు చేసే చాకలి, కమ్మరి, కుమ్మరి, మేదరి, వడ్రంగి, గౌడ, సాలి, గొల్ల మొదలైన వారందరితో పాటు పట్టణ పారిశ్రామిక వర్గానికి కూడా తమ జ్ఞానంతో పాటు వచ్చిన తమకిష్టమైన వృత్తిని స్వీకరించి అందరితో సమానంగా ప్రతిఒక్కరూ ప్రతిఫలం పొందాలనీ, ప్రభుత్వ ఉద్యోగులకు వీరికీ మధ్య వేతనాల వ్యత్యాసం వుండరాదని 2014 సం॥లో మధ్యప్రదేశ్ ముల్తాయ్ మహాసభ తీర్మానించింది.

ఈ ప్రచారం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల మధ్య సద్భావన, సౌభ్రాతృత్వం అంతిమంగా పూర్తి సమానత్వం సాధ్యపడుతుందనే భావన ఇప్పుడిప్పుడే ఊపందుకుంటోంది. ప్రస్తుత విద్యాలయాల్లో లోకవిద్య ఆధారిత విద్యలైన వ్యవసాయం, చేతివృత్తులలో నిష్ణాతులు తయారుచేసే ఉన్నత విద్యా కేంద్రాలుగా మారాలని మనం ప్రగాఢంగా విశ్వసిస్తున్నాం. స్థానిక స్వపరిపాలనే నిజమైన ప్రజాస్వామ్యానికీ; పంచాయితీల ద్వారానే ప్రస్తుత కేంద్రీకృత వ్యవస్థ ద్వారా సమాజంలోని వివిధ వర్గాల మధ్య తీవ్ర వైరుద్యాల అంతానికి స్వస్తి పలకగలమని ప్రగాఢ విశ్వాసంతో ముందుకుసాగుతున్నాం. ఈ నూతన స్థానిక ప్రభుత్వాల స్థాపనద్వారా మాత్రమే జాతుల మధ్య, కులాల మధ్య, వర్గాల మధ్య ప్రస్తుతమున్న వైషమ్యాల స్థానే సౌభ్రాతృత్వాన్ని, సమానత్వాన్ని వ్యక్తిగత గౌరవాన్ని పెంచి పోషిస్తాయని లోకవిద్యజనాందోళన ప్రగాఢంగా విశ్వసిస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ లోకవిద్యజనాందోళన తరతరాలనుండి జరుగుతున్న స్వాతంత్ర్య పిపాస ఉద్యమాలకు కొనసాగింపే. గతించిన శతాబ్దంలో మహాత్మాగాంధీ కొంత కాలం నాయకత్వం వహించిన ఈ ఉద్యమం; ఈ రోజు ప్రభుత్వ పరిపాలనలో తమ మీద తమ నమ్మకాన్నికోల్పోయే దుస్థితి నుంచి; సంపూర్ణ స్వాతంత్ర్యం వైపు ప్రయాణించాల్సిన ఆవశ్యకత లోకవిద్యజనాందోళన గుర్తిస్తోంది. లోకవిద్యలో వున్న వ్యక్తులు, సమూహాలు తమ జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని, సుఖ దు:ఖాలను, విజయాలను, అన్నింటినీ ఈనాటి దూరవాణి, టి.వి, ఇంటర్నెట్ లాంటి ప్రచార మాధ్యమాల ద్వారా పంచుకుంటూ, దోచుకునే నేటి ప్రపంచీకరణ స్థానే సౌభ్రతృత్వ నూతన ప్రపంచ నిర్మాణానికి కృషి చేయవల్సిన అవసరం ఎంతయినా వుందని లోకవిద్యజనాందోళన గుర్తెరిగింది.

ఈ “లోకవిద్య ప్రపంచం” పత్రికను లోకవిద్య సమాజం యొక్క శ్రేయస్సుకోసం పనిచేసే “లోకవిద్య జనాందోళన” కార్యక్రమాలను తద్వారా సామాజిక అభివృద్ధి శక్తుల మధ్య నూతన ప్రపంచ దృష్టి కోణాల్ని ప్రచారంచేస్తోంది. దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, “లోకవిద్య ప్రపంచం” నూతన సమాజం ఆవిష్కరణలో భాగస్వామ్యములు కావాలని అందర్నీ ఆహ్వానిస్తోంది.

- నారాయణరావుతో డా॥ కృష్ణరాజులు

# స్వచ్ఛభారత్ కార్యక్రమంలో లోకవిద్య పాత్ర

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో లోకవిద్యపై ఆధారపడిన సభ్యత సంస్కారాలకు ఎంతో కీలకమైన, సహజసిద్ధమయిన పాత్ర వుంది. ఈ విషయాన్ని అర్థంచేసుకోవాలంటే స్వచ్ఛత అనే పదానికున్న అర్థాన్ని అన్ని కోణాల నుంచి అర్థంచేసుకోవలసిన అవసరముంది. స్వచ్ఛత అనేదాన్ని కేవలం శరీర సంబంధమైనదిగాను, కావాలంటే భౌతికమైనదిగాను భావించకూడదు. స్వచ్ఛత అనేది మనషి యొక్క శరీరం, మనసు, ఆత్మల యొక్క స్వచ్ఛత మాత్రమే. స్వచ్ఛత అనేదాన్ని మొత్తం ప్రకృతిని, దానిలోని అన్ని అంశాలను అర్థంచేసుకోవడానికి అవసరమయిన దృష్టికోణంగా భావించాలి.

మానవుడే కాదు మొత్తం మానవ సమాజంమంతా కూడా ప్రకృతి యొక్క ఆధీనంలోనే వుంది. ప్రకృతి నుంచి లభించే వనరులు వినియోగించుకోకుండా మానవ సమాజం మనుగడ సాగించలేదు. అసలు ఈ సమాజం కూడా ప్రకృతినుంచి ఆవిర్భవించినదే. అందుచేతనే ప్రకృతి స్వచ్ఛంగా, ఆరోగ్యవంతంగా వుంటేనే మానవ సమాజం స్వచ్ఛంగా, ఆరోగ్యంగా వుండగలుగుతుంది. అభివృద్ధి పథంలో ముందుకు సాగగలుగుతుంది.

మానవ సమాజం తన అవసరాలకోసం ప్రకృతిని అనారోగ్యంపాలుచేసే, దాని స్వభావాన్ని దెబ్బతీసే పనులు చెయ్యకూడదు. మానవ సమాజం తన అవసరాలకు, ఆకాంక్షలకు, తన కోర్కెల మేరకు ప్రకృతి విరుద్ధమైన ఉత్పాదన పద్ధతులు అనుసరించి తన పరిసరాలను, వాతావరణాన్ని కలుషితంచేయడం దుర్గంధపూరితంగా, చెత్తకుప్పగా మార్చడం ఎంత మాత్రం తగదు. ప్రకృతిని ఒకవైపు కలుషితం చేస్తూ మరోవైపు కాలుష్యాన్ని నివారించే ఉపకరణాలు తయారుచేసుకోవడం అర్థరహితం.

ఆధునిక ప్రయాణ సాధనాలనుబట్టి ఈ ప్రపంచం చాలా చిన్నది అని భావించడం జరుగుతోంది. వీటివల్ల నిత్యం ప్రకృతి కలుషితం అవుతూనే వుందన్నది వాస్తవం. ఈ సాధనాల నుంచి అందుతున్న ఆదాయంకూడా ఆ రంగాలలోనే వినియోగించాలి. దేశంలోని ప్రకృతి వనరులన్నీ కూడా కొద్దిమంది వ్యక్తుల గుప్పిట్లోనే వున్నాయి. దీనివల్ల కూడా భారీ యంత్రాల వినియోగం కారణంగా వెలువడుతున్న కాలుష్యం, పరిసరాలకు, పర్యావరణానికి హాని చేస్తోంది. వీటివలన మనిషి కొత్త కొత్త రోగాలబారిన పడడం జరుగుతోంది. అభివృద్ధి చెందిన ఆధునిక వైద్య విధానాన్ని వినియోగించి ఆరోగ్యం బాగుచేసుకోవడం పరిరక్షించుకోవడం సామాన్యులకు సాధ్యంకాదు. కార్మిక ఉద్యోగవర్గాలు సంఘటితంగా వుండడం వలన ఆధునిక వైద్య విధానాలు పొందగలుగుతున్నారు. ఇది కూడా క్రమంగా నేడు తగ్గిపోతున్నది. అందుచేత మానవ సమాజం ప్రకృతి యొక్క స్వచ్ఛతను పరిరక్షించాలంటే సాధనాల, ఉపకరణాల వికేంద్రీకరణ అనివార్యంగా జరగాలి.

వ్యవసాయరంగంలో కూడా ఆధునిక విధానాలు అనుసరించడం వలన పంటభూములు కలుషితం అవుతున్నాయి. భూసారం క్షీణించి దిగుబడి తగ్గిపోతోంది. ఎక్కువ మోతాదులో ఎరువుల వాడకం పెంచుకుంటూ పోతున్నారు. రైతులు, రైతుకూలీలు ఈ కలుషిత వాతావరణంలో జీవనం సాగించాల్సి వస్తోంది. స్వచ్ఛ భారత్‌ని సాధించాలంటే ముందుగా వ్యవసాయ రంగాన్ని ఆధునిక రసాయనాల వినియోగంలాంటి విధానాల్నుంచి విముక్తం చెయ్యాలి.

లోకవిద్యాధర సమాజం, అందించే విజ్ఞానం, ప్రకృతిని పరిరక్షించేవిగా వున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ విధానంలో ఉత్పాదన పశుపాలన, ప్రకృతిని ఎంత మాత్రం కలుషితం చెయ్యని విధానాలనే అనుసరించాలని లోకవిద్య ప్రచారం చేస్తోంది. ఈ విధానాలలో యంత్రాల అవసరం కూడా వుండదు. సామాజిక, ఆర్థిక వికేంద్రీకరణ అనేది లోకవిద్య సమాజపు మూలసూత్రం.

ఇటువంటి వ్యవసాయ పద్ధతుల్ని అనుసరించడం వలన ఉపాధికోసం గ్రామాలను వదిలి వలసవెళ్ళాల్సిన అవసరం రాదు. నేటిభారతంలో అన్నింటికన్నా హానికరమైన కాలుష్యం మతతత్వం. ప్రజల్లో ఐక్యత లేకపోవడం వల్ల వారిమధ్య వైరుధ్యాలు సృష్టించడం జరుగుతోంది. స్వచ్ఛభారత్ ఏర్పడాలంటే ఇటువంటి కలుషితాన్ని పారదోలటం. లోకవిద్యపాత్రను సార్వజనీనం చేయడం ద్వారానే లోకవిద్య సమాజం స్వచ్ఛభారత్‌లో తనదైన భూమికను పోషించగలుగుతుంది. దీనికోసం స్వచ్ఛభారత్ కోసం ఏంచేయాలనేది నిరంతర చింతన, చర్చలతోనే నిర్ణయించుకోవాల్సిందే అదీ స్థానికులద్వారానే!

**- లలిత్ కౌల్**

# లోకవిద్య ప్రపంచం ప్రయాణం

'లోక విద్య' మీద ఆధారపడి జీవించే రైతుల, వృత్తికారుల చిల్లర వ్యాపారుల, కుటీర పరిశ్రమలన్నీ సంక్షోభం నుండి విముక్తి కావాలంటే ఎవరికి వారు, ఒంటరిపోరాటాలను చేయడమేగాకుండా తమలాంటి బాధితులతో సంబంధ బాంధవ్యాలు పెట్టుకొని, ఒకరితో కొకరు కలిసి చర్చించుకొని ప్రతి ప్రాంతంలోను ప్రత్యామ్నాయం మార్గాలను అన్వేషించి ఐక్య ఉద్యమాలు నిర్మించుకోవటానికి సమాయాత్తం కావలసి ఉంది".

(జనవరి 2012)

"ప్రతీవ్యక్తి తన అభీష్టం మేరకు తనకు వీలైన ఇష్టమైన వృత్తిలో తయారుచేసే ప్రతీ వస్తువునూ గ్రామసభ స్వీకరించి, అందరికీ వేతనాలు చెల్లించాలి. అంటే కమ్మరి ఇనుప వస్తువులు, కుమ్మరి మట్టివస్తువులు, మేదరి పర్యావరణ రక్షణ వస్తువులు, తోలు పరిశ్రమ వారు దేశవాళీ చెప్పులు, వడ్రంగి ఫర్నిచరు, రైతుకూలీ పొలంపని చేసినందుకు వేతనాలు చెల్లించి, ఆవస్తువులను వినియోగించాలని కోరుతోంది. దీనివల్ల మన నిత్యావసర వస్తువులు చౌకగా స్థానికంగా ఉత్పత్తి వినిమయాలు జరుగుతాయి. స్థానిక వస్తువుల వినియోగంతో పర్యావరణ రక్షణ జరుగుతుంది. గ్రామస్థాయిలో సమాజం ఏకోన్ముఖంగా సాగుతుంది. గ్రామప్రాంతం దిగుమతులను ఆపగలుగుతుంది".

(ఫిబ్రవరి 2012)

"గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు వివిధ వృత్తులలో పనిచేసి ఆయా ఉత్పత్తులను గ్రామీణ సంతలలో విక్రయిస్తే ప్రజల మధ్య ఆయా ఉత్పత్తులకు పరస్పరం కొనుగోలు చేయడం ద్వారా మన డబ్బు, వనరులు ప్రజలమధ్యనే ఉంటుంది. ప్యాక్ చేసిన ఆహార ఉత్పత్తులు బదులు స్వగృహ ఫుడ్స్, ప్లాస్టిక్ బదులు మట్టి, పేపర్ ఉత్పత్తులు వాడడం ద్వారా పర్యావరణాన్ని ప్రోత్సహించడం, ఫ్రిజ్‌లు, ఎలక్ట్రానిక్స్, కార్లు, కంప్యూటర్స్, రకరకాల ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు కొనుగోళ్ళు తగ్గించి స్థానిక పర్యావరణ వస్తువుల వాడకం పెంచాలి. గ్రామాల్లో నీళ్ళ ప్యాకెట్లు, కోకోకోలా స్థానే కుండల్లో నీళ్ళు ప్రతివీధి చివర ఏర్పాటు చేయాలి. మజ్జిగ, కొబ్బరి బొండాలు, షరబత్‌లు త్రాగాలి. ప్రజలకు పనికిరాని వ్యర్థ పదార్థాల పట్టిక ప్రకటించి వాటి కొనుగోలు చేయకుండా ఆయా గ్రామ కమిటీలు చూడాల్సి వుంది".

(మే 2012)

"లోకవిద్య జనాందోళన" ఈ క్రింది ఎజెండాపై పోరాటాలకు కావలసిన నిర్మాణాన్ని చేయటానికి నిబద్ధతో కృషి చేస్తుంది.

1. ప్రతివ్యక్తికి తనకు నచ్చిన వృత్తిని లోకవిద్య ద్వారా సంప్రాప్తమైన జ్ఞానంతో జీవించే ప్రాథమిక హక్కు కోసం భారత రాజ్యాంగ సవరణ జరగాలి.
2. ప్రతి శ్రమ జీవికి, కుటుంబానికి ప్రాథమిక అవసరాలైన తిండి, బట్ట, ఇళ్ళు నిర్వహించటానికి సరిపోయే సొమ్ము చెల్లించే ఏర్పాట్లు జరగాలి.
3. ఏ ఒక్కరిని తమ పారంపర్య జ్ఞానాన్ని వదిలి ప్రస్తుత వ్యవస్థలో ఉత్పత్తికోసం వేతన జీవిగా మార్చే నిర్బంధ శిక్షణ కార్యక్రమాలను సంపూర్ణంగా వ్యతిరేకించాలి.
4. ప్రతి గ్రామంలోను కులమతాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా సమాజ పురోభివృద్ధికి లోక విద్యాధర జ్ఞాన సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరికి పాలుపంచుకునే ప్రణాళిక రచన కోసం గ్రామ సుపరిపాలనకు కృషిచేయ్యాలి.
5. పూర్తిగా ఏకగ్రీవంగా స్వచ్ఛందంగా గ్రామసభ తీర్మానించే వరకు ఏ భూమినిగాని, నీటి వనరులనుగాని, అడవినిగాని అభివృద్ధి పేరుతో సేకరణను పూర్తిగా వ్యతిరేకించాలి.
6. భూమికి పరిహారం చెల్లించే పద్ధతి గ్రామస్తులందరికి కనీసం మూడు తరాలకు సరిపడా నష్టాన్ని లెక్కించి సరిపోయే సొమ్ము చెల్లించాలి.

(జూన్ 2012)

"తెలంగాణా ప్రాంతంలో చెరువుల కింద భూమి కలిగిన రెడ్లు, వెలమలు చెరువుల ప్రాముఖ్యత తెలిసి నీటి వినియోగం ద్వారా వ్యవసాయానికి నష్టం కలగకుండా చూసేవారు. అగ్రకులాలకు చెందినవారు కాంట్రాక్టర్‌లుఆ మారిపోయి ఆర్థిక వనరులను ఉపయోగించి వ్యాపారాల్లో, కాంట్రాక్టులలో ప్రవేశిస్తే రెండవ శ్రేణిగా ఉన్న బి.సి. కులాల నుండి గౌడ, యాదవులు నాయకులుగా వచ్చినవారు చెరువుల కింద భూములు కలిగి ఉన్నా, రియల్ భూమ్‌లో వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసి, చెరువులను, కాలువలను, వాగులను ఇసుక తవ్వకాలు చేసి, చెరువులు ధ్వంస అయ్యేందుకు దోహదపడ్డారు. భూగర్భ జలాల తగ్గుదలకు రాష్ట్ర వ్యాప్తంగా నీటిపారుదల క్రింద అభివృద్ధి అయినభూమి 40 శాతం ఉంటే రంగారెడ్డి జిల్లాలో 9 శాతం మాత్రమే. ఇది కూడా పోయిన దశాబ్దంలో 4 శాతంకు తగ్గిపోయింది. నీటి పారుదల సౌకర్యాలున్న చోట, సాగుభూములు, బంజరు, దేవాదాయ భూములు బి.సి., ఎస్.సి.లకు పంచితే ఆర్థికంగా నిలదొక్కుకొని విద్య ఉద్యోగాల్లోకి ఎదిగి వచ్చేవారు. అయితే పాలక వర్గాలు భూమిపై ఆధిపత్యం వదులుకోవడానికి సిద్ధంగా లేరు. వివిధ రూపాల్లో వైరుధ్యాలు సృష్టించి పేదల మధ్య వివాదాలు పుట్టించడం ద్వారా తమ జోఇకి రాకుండా చూసుకున్నారు".

(ఆగస్టు 2012)

"అణువిద్యుత్‌పై ఆధారపడిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు జపాన్‌లో ఫుకుషిమా ఘటన తర్వాత అణువిద్యుత్ కేంద్రాలు మూసివేయాలని ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. అణువిద్యుత్ కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ, దీర్ఘకాలం పట్టడం, చిన్నపాటి మానవ తప్పిదాలు, పెను ప్రమాదానికి దారితీసి ఇళ్ళు, భూమి, పర్యావరణం, ఆయా ప్రాంతాలలోని నీరు, భూమి, గాలి కలుషితం అవడం దీర్ఘకాలం ఆ ప్రాంతాలను విడిచిపెట్టాల్సిరావడం ఈ విధ్వంసం నుండి బయటపడేందుకు అయ్యే వ్యయం చూసి ఈనాడు ప్రపంచంలోని మెజారిటీ దేశాలు అణువిద్యుత్ కేంద్రాలను త్వరలో మూసివేయాలని, గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలుగా మార్పు చేసుకుంటున్నాయి. అంతేగాక అణువిద్యుత్ పరిశ్రమ వర్గాలు పేద దేశాలలో అభివృద్ధి పేరుతో అణువిద్యుత్ కేంద్రాలు ఏర్పాటుకు ఉదారంగా అప్పులు ఇస్తామని, మూడవ ప్రపంచదేశాలలోని పాలకులను వత్తిడిచేసి ప్రమాదకరమైన అణువిద్యుత్ యంత్రాలు, పరికరాలు అంటకడుతున్నాయి".

(డిసెంబర్ 2012)

"ప్రజలందరికి చెందిన విలువయిన ఖనిజ వనరులు, గ్యాస్, ఆయిల్‌ను దేశద్రోహులు, దొంగలు, తరలించుకు పోతుంటే ప్రేక్షకుల్లా చూస్తున్న స్థితిని బద్దలు కొట్టాలి".

"వీరులు చరిత్రను నిర్మించరు. విశాల ప్రజారాసుల్ని చైతన్య వంతులు చెయ్యకుండా వారిని ఆందోళనలోకి సమీకరించ కుండా చేసి మరీ తరలించారు. అల్యూమినియం. ఆయిల్, గ్యాస్, బొగ్గులాంటి సహజ వనరుల్ని తరలించుకుపోతే రేపు మనకు కావల్సినపుడు చింతించినా ప్రయోజనంలేదు. 3వ ప్రపంచదేశాల్లో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలో అభివృద్ధి చెందిన దేశాలు అమెరికా, బ్రిటన్, రష్యాలు, ఏవిధంగా కొల్లగొట్టారో, తిరగబడిన ప్రజల మధ్య విభేదాలు కల్పించి కిరాయి సైన్యాలు సృష్టించి ప్రజల మధ్య కొట్లాటపెట్టి దోచుకుపోయారో తెల్సిందే. ఇక్కడ కూడా అదే విధానాల్ని అమలుచేస్తున్నారు. చారిత్రకంగా బ్రిటీష్ వారి దోపిడీని ప్రశ్నించి తిరగబడ్డ ప్రజలు ఈనాడు అదే వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తారని ఆశిద్దాం". (డిసెంబర్ 2012)

'పన్నుల రూపేణా భారతదేశ ప్రభుత్వం ప్రతి సం॥ సేకరించే సుమారు 11 లక్షల కోట్ల రూపాయాల్లో భారత ప్రజలలో దారిద్ర్య రేఖకు దిగువన వున్నవారి కోసం ఇచ్చే సబ్సిడీలన్నీ కలిపి సుమారు

లక్ష కోట్లు మాత్రమే. అదే సమయంలో 5 లక్షల 73 వేల కోట్లు (2012-13) కొత్తగా పరిశ్రమలు పెట్టడానికి, ఎగుమతి, దిగుమతి రాయితీలకు ఇవ్వడం జరుగుతోంది. భారతదేశంలోని రైతులకు రకరకాల రుణాల రద్దు కింద సుమారు 50 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చుపెడితే 10 లక్షల కోట్లు ప్రచారానికీ, ప్రకటనలకు ఖర్చయిందంటే అతిశయోక్తికాదు".

(ఆగస్టు 2013)

"భారతదేశ జాతి పునర్నిర్మాణంలో నూలు దుస్తులు, చేతివృత్తుల వారి వస్తువులు స్థానిక బజారులు, కుటీర పరిశ్రమ వస్తువులు జాతి గౌరవాన్ని నిలపడమే గాక డాలరు బారినుండి భారతదేశాన్ని విముక్తి చేస్తామని ప్రగాఢంగా విశ్వసించే వారి ఉద్యుక్తత మీదే ఆధారపడి ఉందని విశ్వసించే వారందరు ఏకం కావాలని విస్తృతంగా ప్రచారం చేయడం సభలు, సమావేశాలలో చెప్పాలని తద్వారా రెండవ స్వాతంత్ర్య సంగ్రామం, ప్రారంభించాలని లోకవిద్య ప్రపంచం ప్రగాఢంగా విశ్వసిస్తుంది".

(సెప్టెంబర్ 2013)

"పంటకు పట్టే చీడ పీడలను నివారించడానికి వేప, గానుగ, జిల్లేడు, తులసి, సీతాఫలము మొదలగు మొక్కల నూనెలను, కషాయములను, ఆవు మూత్రాన్ని ఉపయోగించొచ్చు. ఇవిగాక పంట మార్పిడి పద్ధతులను అనుసరించడం వలన నేల సారవంతమౌతుంది. చీడపీడలను సహజంగా తట్టుకొనే దేశవాళీరకాలను మరియు వంగడాలను ఎంచుకోవడం ద్వారా రసాయనిక పదార్థాల ఉపయోగాన్ని నిరోధించొచ్చు".

(సెప్టెంబర్ 2013)

"ప్రపంచంలో ఉన్న జనాభా అందరికీ తిండి, బట్ట, ఇల్లు, ఆరోగ్యం, చదువు అవసరమే. ఈ అవసరాలు అందరికీ తీరాలంటే అందరికీ పని దొరకాలి, అందరికీ పని దొరికే అభివృద్ధి మన సమాజానికి దిక్సూచి కావాలి. ప్రస్తుత అభివృద్ధి నమూనాలో రెండు ప్రధాన రంగాలని మనం తరచి చూద్దాం". (అక్టోబర్ 2013)

"మనము చిన్న, మధ్యతరహా నీటివనరుల ద్వారా వ్యవసాయం చేసే రోజుల్లో విశాల రైతాంగం అంతర పంటలు వేయడయే కాకుండా పంట మార్పిడి ద్వారా భూసారాన్ని వృద్ధి చేసి ఆరోగ్యకరమైన సంపూర్ణ ఆహారాన్ని అందించేవారు దీని స్థానే భారి నీటి పారుదల ప్రాజెక్టులు కట్టి హైబ్రిడ్ విత్తనాల ద్వారా సంవత్సరానికి మూడు పంటలు వేసి వాటికి కావలసిన కృత్రిమ ఎరువులు బాగా వేసి, చీడల కోసం పురుగుల మందు బాగా వాడి భారతదేశంలో వరి, గోధుమ విపరీతంగా పండించారు. దీని పర్యవసానం అత్యధిక నీటికోసం వందల, వేల గ్రామాలను మైళ్ళ కొలదీ అడవులను ప్రాజెక్టుల క్రింద ముంచవలసి వచ్చింది. పౌష్టికాహార పంటలైన జొన్న, మొక్కజొన్న, కంది, మినుము దిగుమతి చేసుకోవలసిన పరిస్థితికి నెట్టివేయబడ్డాం. వరిధాన్యం వాడకం పెరగటంతో భారతదేశం మధుమేహం (చక్కెర) వ్యాధికి కేంద్రమైంది. మందుల మీద ఖర్చు ఎక్కువైంది. పురుగుల మందు వాడకంతో చీడ పీడలతోపాటు, భూమిని గుల్లబార్చే వానపాములతో సహా అన్ని రకాల జీవులు పొలాల నుండి నిర్మూలింపబడటంతో భూములు చవుడు బారిపోయాయి. ఈ పునరుజ్జీవనానికి వేలకోట్ల బడ్జెట్లు కేటాయించవలసిన పరిస్థితులు వచ్చాయి. చిన్న మధ్య తరహా నీటి వనరులలోని మట్టి గృహ నిర్మాణానికో లేదా పొలాలలో ఒండ్రుగానో వాడే పద్ధతి పోవటంతో ఈ వనరులన్ని మాయమైపోయాయి. పూడికలతో పెద్ద పెద్ద ప్రాజెక్టులే నీటి నిల్వలకు సరిపోక ఉన్న నీటికోసం గ్రామాల మధ్య, జిల్లాల మధ్య, ప్రాంతాల మధ్య, రాష్ట్రాల మధ్య ఘర్షణలకు దోహదపడుతున్నాయి". (అక్టోబర్ 2013)

"పారదర్శకత అంటే ఎవరైనా, ఏదైనా ఒక పని, లేదా సేవ,లేదా ఒక సర్టిఫికేట్, కావాలంటే స్థానిక ముఠా నాయకుడునో, సర్పంచ్‌నో, శాసన సభ్యుడునో, పార్లమెంటు సభ్యుడనో, అధికారినో ఆశ్రయిస్తేగాని తెలిసే పరిస్థితి వైదొలగించటమే పారదర్శకత. ఉదాహరణకు తెల్లరేషన్ కార్డు కావాలంటే ఏమి చెయ్యాలి అన్నది ప్రభుత్వం ఉద్యోగ వర్గానికి చెబితే అర్హులైన వారందరికి కార్డులు ఇవ్వకపోయినా అర్హత లేనివారికి కార్డు ఇచ్చినా నిర్ధాక్షణ్యంగా ఉద్యోగుల మీద చర్యలు తీసుకోవాలి. ఇది జరగాలంటే తెల్లరేషన్ కార్డులు ఇవ్వడానికి అర్హతలను ప్రభుత్వం ప్రకటించి, అందరికీ అర్థమయ్యే భాషలో బహిరంగ పరచాలి. తెల్లకార్డులదారులందరి పేర్లు ఇంటర్‌నెట్‌లో పెడితే గ్రామ పౌరులే అర్హత లేనివారికి తెల్లకార్డులు ఇచ్చిన అధికారుల భరతం పడతారు. అర్హత కలిగిన వారికి కార్డులు ఇవ్వటానికి పదేపదే తప్పించుకునే అధికారుల మీద బాధితుడు ఎన్నికైన వారికో, అధికార్లకో, మండలం, లేదా జిల్లా, లేదా రాష్ట్ర స్థాయి న్యాయసేవా సంస్థకో ఫిర్యాదు చేసి న్యాయం పొందగలుగుతారు. అలాగే ఆరోగ్యశ్రీ కార్డు అర్హతలు,ఉచిత ఇంటిపట్టా మంజూరు చేయడానికి అర్హతలు, ఉచిత విద్యుత్‌కు అర్హతలు. పనికి ఆహార పథకానికి అర్హతలు, ప్రకృతి విపత్తు రాయితీ ఇవ్వడానికి అర్హతలు. పంటల భీమా పథకం పొందడానికి అర్హతలు ప్రభుత్వం ఈనాటిదాకా అందరికీ అర్థమయ్యే సరళభాషలో పారదర్శకంగా పెట్టలేదని, దీనివల్లనే పాలక ముఠా సభ్యులు ఆశ్రితులకు మాత్రం సేవలను అందిస్తూ పదే పదే ఎన్నికవుతున్నారని ప్రజలందరూ గుర్తించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత ప్రభుత్వ చట్టాలకు లోబడి కొన్ని రాయితీలు పొందటానికి షెడ్యూలు కులముల - తెగల, వెనుకబడిన తరగతులు వారికి కులం సర్టిఫికేట్, స్కూలు, కాలేజీల్లో స్కాలర్‌షిప్ కోసం, సబ్‌ప్లాన్ నిధుల నుండి పెట్టుబడుల కోసం ఈ వర్గాలకి ఇవ్వవలసిన కుల ధృవీకరణ పత్రాలను కూడా గ్రామాల వారిగా పారదర్శకంగా వెబ్‌సైట్‌లో ప్రవేశపెడితే, ఒక ప్రక్క అధికారుల చుట్టూ తిరిగే బాధలు తప్పడంతో పాటు, దొంగ సర్టిఫికేట్స్ రద్దవుతాయి". (నవంబర్ 2013)

"ఈనాటి ఆర్థిక నేరస్తులు రాజకీయ నాయకులుగా పెరిగి మాఫియగా ప్రజల్ని శాసిస్తుంటే, ప్రజలు సామూహికంగా కదిలి బహిరంగంగా ఆర్థిక నేరస్తులను శిక్షించే చట్టం తెస్తే తప్ప వేరు మార్గంలేదు. ప్రజల కోపాగ్నికి, ఆగ్రహానికి గురవుతామన్న భయం కలిగించకుండా ఈ చర్యలను నిరోధించలేం". (నవంబర్ 2013)

"అమెరికన్ అకాడమీ పర్యావరణ వైద్య (ఎఎఇయం) శాస్త్రవేత్తలు ఫిజిషియన్లకు తమ రోగులను జెనటిక్ ఆహారాన్ని త్యజించమని బోధించమని పిలుపిచ్చింది".

"ఓహియో అలర్జిస్ట్ డా. జాన్ బయోల్స్ ప్రకారం సోయ ఎలర్జీ కేసులు అనేకం వస్తున్నాయని, దీనికి కారణం జన్యుమార్పిడి సోయా వల్లనే వస్తోందని ఇది చాలా ప్రమాదకరమని, ప్రజలు సోయా జన్యు ఆహారం తినవద్దని తెలిపారు".

"ప్రపంచ ప్రఖ్యాత జీవశాస్త్రవేత్త పుష్పా ఎమ్. భార్గవ ప్రపంచంలోని 600 సైన్స్ పత్రికలలోని వ్యాసాలను సమీక్షించి జన్యు మార్పిడి ఆహారంవల్ల అమెరికన్ల ఆరోగ్యం క్షీణిస్తోందని పేర్కొన్నారు".

"జీవశాస్త్రవేత్త డేవిడ్ స్కూబర్ట్, స్టాక్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం జన్యు ఆహారంవల్ల పిల్లలపై టాక్సిన్ ప్రభావం వల్ల కడుపుతో ఉన్నబాలింతలకు అధిక ప్రమాదం అని, ఆహారం సరిగ్గా జీర్ణం కావడంలేదని, సరైన పరిశోధనలు జరగకపోవడంవలన పిల్లలు పరిశోధనలో చనిపోయే 'గినియాపిగ్'లుగా మారుతున్నారని వాపోయాడు".

"ప్రయోగశాలలో ఎలుకలకు సోయా ఆహారం ఇవ్వడం వలన ఆడ ఎలుక పిల్లలు 3 వారాలలో చనిపోయాయని పేర్కొన్నారు. మగ ఎలుకలకు సోయా ఇస్తే వాటి వృషణాలు గులాబీ రంగునుండి నీలం రంగుకు మారాయి. ఎలుకలో డి.ఎన్.ఏలలో గణనీయమైన మార్పులు వచ్చాయి".

"అమెరికాలో జన్యుమార్పిడి జొన్న తిన్న పందులలో పునరుత్పత్తి దెబ్బతిందని రైతులు వాపోయారు".

"జన్యుమార్పిడి గోధుమ విత్తనాల వలన అమెరికన్ రైతులు భారీగా నష్టపోయారని, దీర్ఘకాల వివాదం ద్వారా బాయర్ క్రాప్‌సైన్స్ సంస్థ 750 మిలియన్ డాలర్ల నష్ట పరిహారం చెల్లించాల్సి వచ్చింది. జన్యుమార్పిడి విత్తనాల ద్వారా వ్యవసాయం చేసి, ఈ ఆహారం వలన తలెత్తిన అనారోగ్య సమస్యలపై అమెరికాలో జరిపిన పరిశోధనలు, పరిశీలనలు అమెరికన్ ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని శాస్త్రజ్ఞులు చెబుతుంటే, ఈ వాస్తవాలను అణగదొక్కి, వెనకబడిన మనలాంటి దేశాలలో విత్తన మార్కెట్‌లో ప్రవేశించి జన్యుమార్పిడి విత్తనాల వలన అధిక ఉత్పత్తి వస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. జాతి ఉనికే ప్రశ్నార్థకం చేస్తున్నారు". (నవంబర్ 2013)

"భారతదేశంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, వ్యవసాయం రంగంపై జన్యుమార్పిడి విత్తనాల ప్రభావంపై 2 1/2 సం॥ల కాలంలో దేశంఅంతా పర్యటించి శాస్త్రవేత్తలను, రైతులను కలిసి ఆగస్టు 9, 2012న 492 పేజీల నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం జన్యుమార్పిడి విత్తనాల అమలు వల్ల అనేక నష్టాలున్నాయని తమ పరిశీలనలో తేలిందని తెలిపారు."

"దేశంలో స్వతంత్రులైన శాస్త్రజ్ఞులతో పరిశోధనలు జరిపి నిర్ధారించకుండా జన్యుమార్పిడి విత్తనాల అమలుకు ప్రజలు అనుమతించకూడదు. విత్తనం ప్రవేశపెట్టే కంపెనీ నష్టాలకు బాధ్యత వహించే విధంగా చట్టాన్ని సవరించాలి. అమెరికాలో వినియోగదారులు కోర్టులలో కేసులు వేసి బిలియన్ డాలర్ల నష్ట పరిహారాన్ని పొందినట్లే, మనదేశంలో రైతులు వినియోగదారులు కూడా లబ్దిపొందే విధంగా విత్తన చట్టాన్ని సవరించాలి. విదేశీ కంపెనీలలో భారత ప్రభుత్వం చేసుకునే ఒప్పందాలు వివాదాలు ఆదేశ కోర్టులలో తేల్చుకోవాలనే నిబంధన ఉండడంతో మన ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతోంది. భోపాల్ గ్యాస్ లీక్ సందర్భంగా మన అనుభవం అదే. అలాకాక దొడ్డిదారిన ఈ విత్తనాలను ప్రవేశపెడ్తే రైతులు అడ్డుకుని జన్యుమార్పిడి విత్తనాలను తిరస్కరించాలని విత్తనం స్వయంప్రతిపత్తి కొరకు రైతులే ముందుకు వచ్చి విత్తనంపై సర్వాధికారం రైతులదేనని చాటాలి. మన ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని దెబ్బతీసే జన్యుమార్పిడి విత్తనాలను, ఆహారాన్ని ఎట్టి పరిస్థితులలోనూ ఆమోదించకూడదని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాం". (నవంబర్ 2013)

పస్తాపూర్ మహిళా రైతులు కోరుతున్న విధానపరమైన మార్పులు

1. ప్రజాపంపిణీ వ్యవస్థలో వరి, గోధుమ కాకుండా చిరుధాన్యాలను ఇవ్వడం వలన పోషకాహార లోపం ప్రజల్లో తగ్గించవచ్చు.
2. స్థానిక ఉత్పత్తి, నిల్వసామర్థ్యం, పంపిణీ సులభమై చిరుధాన్యాలు ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగం చేయాలి.
3. పోషకాహార లోపం అధికంగా వున్న పిల్లలకు ఆహారాన్ని అందించే ఐ.సి.డి.ఎస్, మధ్యాహ్నం భోజన పథకం, సంక్షేమ హాస్టళ్ళలో చిరుధాన్యాలను ఆహారంలో భాగంగా అందించాలి.
4. చిరుధాన్యాల సరఫరాకు మార్కెట్‌ను అభివృద్ధి చేసి రైతులకు గిట్టుబాటు రేటు ఇచ్చి ప్రోత్సహించాలి.
5. స్థానిక పరిస్థితులకు అనువుగా వుండే పశు సంపదను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. బడ్జెట్ కేటాయించాలి.
6. వర్షాధార భూములలో అధికోత్పత్తికి చర్యలు తీసుకోవాలి. ప్రత్యేక వాటర్ షెడ్‌లను ప్రోత్సహించాలి.
7. జీవవైవిధ్యాన్ని, పర్యావరణ పరిరక్షణను, సహజ ఎరువులను వాడుతూ భూసారం కాపాడుతున్న రైతులకు నామమాత్ర వడ్డీతో అప్పులు, పంటల బీమా పథకం అమలుచేయాలి.
8. పరిశోధనా సంస్థలకు చిరుధాన్యాలపై చేసే పరిశోధనలో మహిళా రైతులను భాగస్వాములను చేయాలి.
9. ప్రతీ గ్రామంలో 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో విద్య, ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలి"

(డిసెంబర్ 2013)

"అమెరికాలోని వివిధ పట్టణాల్లో స్థానిక ప్రజల ఆమోదం లేకుండా నిర్ణయాలు జరగవు. ఓరెగాన్ పట్టణంలో వాల్‌మార్ట్ సంస్థ దుకాణం ఏర్పాటు కొరకు స్థానికులైన ప్రజలకు నోటీసు ఇచ్చారు. స్థానికులంతా సమావేశమై వాల్‌మార్ట్ షాపువల్ల చిన్నచిన్న దుకాణదారులు దెబ్బతిని ఉపాధి కోల్పోతారు కనుక దీన్ని అంగీకరించలేమని ఏకగ్రీవంగా వ్యతిరేకించటంతో వాల్‌మార్ట్ దుకాణాన్ని ప్రారంభించలేక పోయింది".

అదే వాల్‌మార్ట్ కంపెనీ భారతదేశంలో ప్రవేశించేందుకు అనుమతి కోరగా ఇద్దరు వ్యక్తులు భారతదేశ వాణిజ్య మంత్రి, ప్రధానమంత్రి వెంటనే ఆమోదించారు". (ఏప్రిల్ 2014)

**జ్ఞానం మానవుడు సంపూర్ణ మానవుడవటానికి దోహదపడాలి.**

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. - 60
Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. Telangana-500 060.

RNI Regd. No. APBIL/2012/50668 Postal Regn. No. HSE/677/2013-2015



# کیسے ہوگی خوشحال ہندوستان کی عوام -۳

پچھلے کیی لیکھوں میں لوک ودیا کی بات کی ہے. لوکویدھیہ کا مطلب اور اسے جوڑے سماج کی بات کی ہے. یہ بھی کہا گیا ہے کہ لوکویدھیا کسی سکول یا کالز میں حاصل کی گیی ودھیا سے کم نہیں ہے اور اسلیے یہ ضروری ہے کہ اس علم کا داوا سرے عام پیش کیا جائے. یہ بھی لکھا گیا ہے کہ لوکویدھیہ سے لیس پیشیور سرکاری نوکر کے برابر کا ویتن کا داوا پیش کریں کیونکہ برابر کا ویتن ملنے سے ہی ان لوگوں میں خوشحالی کے دروازے کھل سکتے ہیں.

لیکن جب بھی ہمنے لوکویدھیا پیشیور سے روبرو ہوکر بات کی ہے تو انمی ایسا داوا پیش کرنے میں ہچکچاہٹ سی پایی ہے. اکثر یہ سوال ہمسے پوچھا گیا ہے کہ برابری کا داوا وہ کس بلبوتے پے کر سکتے ہیں ؟ ایسا سوال من میں پیدا ہونے کی وزہ صرف اور صرف اپنے علم کو سرکاری نوکروں کے علم سے نیچا ماننے سے ہوتا ہے. اس بات کو زہن میں اتارنے کی ضرورت ہے کہ جس علم سے روٹی روجی حاصل کی جاتی ہو وہ کسی اور کسم کے علم سے کم نہیں ہوتا . اپنے کام اور علم پے عزت برکرار رکھنا ضروری ہے.

اس لکھ میں اس سوال کہ 'یہ کیسے ہوگا ' پے ہم ہر نظریے سے روشنی ڈالنے کی کوشش کرینگے .

جب بھی سبکی خوشحالی اور برابر کی آمدنی کی بات اٹھی ہے تو سماج کے ہتھ سے جوڑے کاریکرتا کیی سوال پوچھتے ہیں . اب لگبغ تین سال سے لوکویدھیہ جن اندولن کی مہم چل رہی ہے . دو ترہ کے لوگ ملتے ہیں . ایک وہ جنھ یہ بات بلکل پسند نہیں ہے اور جو ہر ترہ سے اس خیال کی خلافت کرتے ہیں ، مجاک بھی اڑاتے ہیں . دوسرے وہ لوگ ہیں جنھ سبکو نیمیت اور پکّی آمدنی کی بات بہت اچھی لگتی ہے ، وے اس مہم میں پوری ترہ سے جوڑے ہیں لیکن انکے من میں جو سوال ہیں وہ دو ترہ کے ہیں – ایک یہ کہ جو بزار میں ۳۰۰ روپیے ہر روج کماتا ہے اسکے لیے سرکار ہر دن ۱۰۰۰ روپیے کا بندوبست کیوں کریگی اور دوسرا یہ کہ اسمے بہت جیادہ پیسا لگےگا اور وہ سرکاریں کہاں سے لینگی ؟ انکے کچھ جواب یوں ہیں :

ہم کچھ ایسا کرنے کو نہیں کہ رہے ہیں جو سرکاریں پہلے سے نہ کر رہی ہوں . کسی بھی سرکاری محکمے کو لیں – پانی ، بجلی ، صاف سفآیی، ہسپتال ، وگیرہ وگیرہ – آپ پاینگے کہ وہاں کے نوکری پیشہ کو اگر بزار میں کمانا پڑے تو وہ اپنی تنخوا کا ایک چوتھائی بھی بڈی مشکل سے کما پایگا . جس بجلی مستری ، ترکھان ، کمپیٹر ٹیکنیسیان عادی کو سرکار وہ ویتن دیتی ہے جو روج کے ۱۰۰۰ روپیے سے بھی جیادہ ہے ، کھولے بزار میں وہ مشکل سے ہر دن اوست ۳۰۰ روپیے ہی کما سکتے ہے . ایک چپراسی کیا کھولے بزار میں ہر مہینے ۲۵۰۰۰ روپیے کما سکتا ہے ؟ نہیں کما سکتا . یہی بات لگبغ سارے نوکری پیشہ لوگوں پر لاگو ہوتی ہے . تو یہ تو نہیں کہا جا سکتا کہ بزار کی کمآیی اور سرکاری ویتن کا آپسی فرق سرکار کیوں پورا کرے . نہ جانے کتنے دشکوں سے سرکار یہ انتر پورا کر رہی ہے . ہم صرف اتنا کہہ رہے ہیں کہ سرکار اس دیش کے سبھی شہریتوں کو ایک نظر سے دیکھیں ، انسان اور انسان کے بیچ کسی بھی کسم کا فرق نہ کریں ، ایک جیسا کام کرنے والوں کو کم سے کم برابری کی آمدنی کا حقدار مانے اور دیں . سرکاری کرمچاری آدمی ہے اور باکی کچھ کم ، ایسا سوچنے کا اب خاتمہ ہونا چاہیے .

ہم بہت ہی اچھے لوگ ہیں . ہماری وجہ سے کویی دیکت پیدا ہو ایسا ہم نہیں چاہتے . اسلئے ہماری حالت سدھرنے میں سرکار پر کتنا بھوجھ پڑیگا یہ ہم سوچنے لگ جاتے ہ سرکار کے بارے میں ہم یہ سوچتے ہیں کہ وہ اتنا پیسا کہاں سے لایگی جو اپنے کرمچاریوں کو ، سنئیتکاروں کو ، ویپاریوں کو اور ٹھیکیداروں کو ارافت دیتی رہتی ہے – پ ہے ، ویوستھا دیتی ہے ، رعایتے دیتی ہے ، سودھائیں دیتی ہے ، اور نہ جانے کیا- کیا . لیکن جب وہ اپنے لوگونب میں بانٹ رہی ہوتی ہے تو ہم نہیں پوچھتے کہ وہ سب پیسا آتا ہے . یہ ہمارے بھلے ہونے کا لکشن نہیں ہے . یہ ہمارے ناسمجھ ہونے کا لکشن ہے . کن مانو میں ناسمجھ ؟ ہم یہ نہیں سمجھتے کہ آدھونک سماج کی ویوستھاہیں کیسہ ہیں. لیپ ٹاپ ، بیروزگاری بھتہ، سکولی بالکاؤں کو سیکل ، شادی کے لئے ستریدھن، ۲ روپیے کیلو چاول ، لال کارڈ، سفید کارڈ کے ذریے سستا اناج ، گھر میں شوچالے، ، کارڈ، سکولی بچھون کے لئے مفت دن کا کھانا ، اور ایسی ہی نہ جانے کتنی ترہ کی سکیمیں سرکار بناتی ہے . اگر ایک چیز کی اور دھیان نہیں دیتی تو وہ یہ کہ ہر پریوار نیمیت اور پکّی آمدنی چاہیے اور اگر ایسا ہوگا تو ان کسی سکیموں کی ضرورت نہیں ہوگی . سوال پیسے کا ہی نہیں ہے ، سوال نیت کا ہے ، سیاست کا ہے ، نظریے کا ہے چاہتے ہی نہیں کہ اس دیش کا ہر گھر خوشحال ہو تو اس اور کدم بڈنے کے بارے میں ہم سوچینگے بھی نہیں اور اگر ایسی باتیں سامنے ائینگی تو ہم دنیا بھر کی وجوہات کھو، ایسا کیوں نہیں ہو سکتا .پیسے کا سوال کتنا اہم ہے یہ تو تبھی پتا لگیگا جب دیانتداری سے وہ یوجنا بنیگی جسمے ہر پریوار میں ایک سرکاری نوکری جیسی پکّی اور نیمیت منجر ہوگا .

سبسے بڈی اور ضروری بات یہ ہے کہ لوکویدھیہ سماج کو اس مانگ کی بنیادی تاکت اور فلسفے کو پہچاننا اور اپنے علم اور گیاں میں اٹوٹ ویشواش بنانا ہوگا . اپنے علم او سماج میں برابر کی عزت اور کیمت کا داوا پیش کرنا ہوگا .

سبکو پکّی اور نیمیت آمدنی کی اس مہم کی مراد ایک ایسے سماج کو بنانے کی اور بڈنے کا ہے جسمے سبھی گیانی ہوں ، سب خوشحال ہوں اور سبکو سماج میں برابر کا مار ہو. ایسے منجر کو حاصل کرنے کے لیے ہمارے خیالات اور کاموں میں کچھ ایسے مولیوں کو سبسے اونچی جگہ دینی ہوگی ، جیسے کہ:

سماج میں سبھی کی خوشحالی کے بارے میں سوچا اور کام کیا جائے |

دوہرے ماپڈنڈ نہ اپنائے جاییں |

گیاں کی سبھی دھاراؤں اور سوروپوں کو برابر کا درجہ دیا جائے |

سماج میں گریبی اور گیربرابری کا خاتمہ ہو |

**తక్షణ సహాయం కొరకు ప్రకటన :**

లోకవిద్య ప్రపంచం 2012, జనవరి నుండి క్రమం తప్పకుండా ప్రతినెల ప్రచురిస్తున్నాం. పత్రిక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. కావున చందాదారులు, అభిమానులు పత్రికకు తక్షణం ఆర్థిక సహాయం అందచేసి, సహకరించాలని విజ్ఞప్తి.

-ఎడిటర్ లోకవిద్య ప్రపంచం

A/c No. SBH. 6222207999, గడ్డిఅన్నారం బ్రాంచి, హైదరాబాద్

మా సంస్థ గురించి మరియు పాత పత్రికల గురించి చూడవల్సిన
వెబ్ పేజీ : Loka Vidya blogspot vidyaashram
**http : // www.vidyaashram.org/lokavidya_prapancham.html.**
**http : // vidyaashram.org/papers/LJA-Announcement_Telugu.pdf**

వ్యాసాలు, ఉద్యమ వార్తలు పంపించవలసిన చిరునామా :
**Loka Vidya Prapancham**
**D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters,**
**Saroornagar (M), R.R. Dist. Telangana- 500 060 Ph : 040-24152155**
**e-mail : tnrkoundinyasa@yahoo.com**

ఈ పత్రికలోని వ్యాసాలు యధాతథంగా పునఃప్రచురణ హక్కులు అందరివి.

**BOOK - POST PRINTED MATTER**
**1 JANUARY - 2015**

**To**

______________________________

______________________________

______________________________

______________________________

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. - 60
Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. Telangana-500 060.